**Publication:** Eenadu
**Date:** 03/08/2016
**Edition:** Hyderabad
**Page No:** 12
**Headline:** Little Flower wins 'TCS IT Quiz'

# 'టీసీఎస్ ఐటీ విజ్' విజేత లిటిల్ ఫ్లవర్




విజేతలకు బహుమతి అందజేస్తున్న అతిథులు

నారాయణగూడ: క్విజ్ మాస్టర్ ప్రశ్నాస్త్రాలు సంధిస్తుంటే.. విద్యార్థులు క్షణం ఆలోచించకుండా పరిష్కరిస్తుంటే తోటి విద్యార్థులు చప్పట్లు కొడుతూ ఉత్సాహపరుస్తున్నారు. చివరి క్షణంలో అందరిలో ఏదో తెలియని ఉత్కంఠ. సభామందిరంలో ఒక్కసారిగా నిశ్శబ్ద వాతావరణం నెలకొంది. క్విజ్ మాస్టర్ విజేతలను ప్రకటించగానే చప్పట్ల వర్షం కురిసింది. ఇది కింగ్‌కోఠి భారతీయ విద్యాభవన్‌లో జరిగిన 'టీసీఎస్ (టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్) ఐటీ విజ్ 2016' పోటీలో కనిపించిన సన్నివేశం. పోటీల్లో విజేతలైన వారు ముంబయిలో జరిగే జాతీయస్థాయి ఫైనల్ పోటీలకు అర్హత సాధించారని నిర్వాహకులు ప్రకటించారు. టీసీఎస్ ఐటీ విజ్ పోటీల్లో నగరానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు సయ్యద్ మహ్మద్ హస్మీ, హసన్ అహ్మద్‌లు విజేతలుగా నిలిచారు. నగరంలోని ఫిట్జీ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రయాష్, ధైర్యలు రన్నరప్‌గా నిలిచారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సీఐ) సంచాలకులు ప్రొ.డి.ఎన్.రెడ్డి విజేతలను అభినందించారు. టీసీఎస్ హైదరాబాద్, రీజినల్ హెడ్, ఉపాధ్యక్షుడు వి.రాజన్న, క్విజ్ మాస్టర్ బాలసుబ్రహ్మణ్యం ఉన్నారు. పోటీల్లో హైదరాబాద్ నుంచే కాకుండా కర్నూల్, భీమవరం, కోదాడ నుంచి మొత్తం 77 స్కూళ్ల నుంచి 427 మంది విద్యార్థులు పాల్గొన్నారు.